క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రాంనగర్ కాలనీలోని అభ్యుదయ యూత్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా వర్కాల వెంకటకుమార్, అధ్యక్షుడిగా తొర్పునూరి బాబు, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా చెవగోని వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా వర్కాల జయరాం, ప్రధానకార్యదర్శిగా కళ్లెం నాగరాజు, కోశాధికారులుగా సందగళ్ల నాగరాజు, అందోజు సందీప్‌చారి, కార్యదర్శులుగా బాలగోని శివ, తొర్పునూరి సాయిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో చెర్కు అశోక్, చెర్కు శ్రీను, విశ్వరూపం చారి, ఉష్కాగుల వెంకటేష్, రాము, రమేష్, బడేసాబ్, లింగస్వామి, శ్రీశైలం, సాయి ఉన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సందర్భంగా నూతన కమటీని జిల్లా కమిటీ సభ్యుడు దర్గాయి నర్సింగరావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నానుగుల రాములు, ఉపాధ్యక్షుడిగా జక్కుల యాదగిరి, కొల్లూరి రాములు, ప్రధాన కార్యదర్శిగా బైరెడ్డి రాంరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా బండి యాదగిరి, కోశాధికారి ఆకుల సోమల్లయ్య, సలహాదారుడిగా విశ్వనాధలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో శ్రీశైలం, సామేలు, భిక్షం, బుచ్చి మల్లయ్య, భాగ్యరావు, సామేలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

భువనగిరి : మండలంలోని వడపర్తి గ్రామ పరిధిలో 126 సర్వే నంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని అన్యక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతూ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి శుక్రవారం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు నరసింహ, రవీందర్‌రెడ్డి, మల్లయ్య, కృష్ణ, ఆనంద్, మహేష్, రమేష్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈ నెల 30నుంచి 31వరకు నిర్వహించనున్న పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ దేవాలయ వార్షిక వేడుకల కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గోశిక స్వామి, గోశిక రవీందర్, గుర్రం నర్సింహ్మా, గంజి రామచంద్రం, జెల్ల నర్సింహ్మా, గోశిక రాజేందర్, రమేష్, చంద్రయ్య, వనం రాజు, వనిత, జయశ్రీ, గోశిక వినయ్, నర్సింహ తదితరులు ఉన్నారు.

ధరల నియంత్రణలో విఫలం

మోత్కూరు : నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శుక్రవారం మోత్కూరు మండలంలోని పాలడుగు సీపీఎం గ్రామ శాఖ సమావేశం పిట్టల చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు కొంపెల్లి ముత్తమ్మ, దడిపల్లి ప్రభాకర్, చింతకింది సోమరాజ్, వెండి యాదగిరి, సైదులు, కొంపెల్లి గంగయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

సభలను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : సెప్టెంబర్ 4, 5 తేదీల్లో నల్లగొండలో నిర్వహించనున్న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు వనం శాంతికుమార్, కూరపాటి రమేష్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గోశిక స్వామి, గుర్రం నర్సింహ్మా, గుండు వెంకటనర్సు, కూరపాటి రాములు, గంజి రామచంద్రం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సీట్ల కేటాయింపులో బీసీలకు అన్యాయం

సంస్థాన్ నారాయణపురం: బీఆర్ఎస్ సీట్ల కేటాయింపులో బీసీలకు అన్యాయమని బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వీరమళ్ల కార్తీక్, రామాకృష్ణ, లక్ష్మణ్, భాను, నవీన్, రాకేష్, వంశీ, పవన్, సంపత్, సంజయ్ పాల్గొన్నారు.

ఘనంగా బిహార్ మాజీ సీఎం బిందేశ్వరి ప్రసాద్ జయంతి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో బిహార్ మాజీ సీఎం బిందేశ్వరి ప్రసాద్ జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నిలిగొండ మత్స్యగిరి, బండారు వీరస్వామి, ఎర్రవెల్లి ముత్తయ్య, భాస్కర్, బుంగ నవీన్, ఎండీ.నజామ్, వీరస్వామి పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం

భువనగిరిటౌన్ : మాయ మాటలు చెప్పి సీఎం కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహర్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కేవలం 5 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్ గౌడ్, షకీల్, రమేష్, నివాస్, వాహెద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుంతల రోడ్డుకు మరమ్మతులు

బొమ్మలరామారం : గుంతలమయంగా మారిన మండలంలోని ఖాజీపేట్ నుంచి ఎర్రగుంట చౌరస్తా వరకు గల రోడ్డుకు ఆలేరు నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డిని తనసొంత నిధులతో శుక్రవారం మరమ్మతులు చేయించారు. రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో కంకర పోపించి చదును చేయించారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రత పూజలు

శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మహిళలు వరలక్ష్మీవ్రతాలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పలు ఆలయాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయాల్లో నిర్వహించిన పూజల్లో మహిళలు పాల్గొని అమ్మవారికి వడిబియ్యం పోశారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



చౌటుప్పల్ : వరలక్ష్మీవ్రత పూజలు చేస్తున్న మహిళలు



భూదాన్‌పోచంపల్లి: మార్కండేశ్వరస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న మహిళలు



బొమ్మలరామారం : తిరుమలనాథ స్వామి ఆలయంలో..



మోత్కూరు : వేంకటేశ్వర స్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రత పూజలు చేస్తున్న మహిళలు



ఆత్మకూరు(ఎం) : రహీంఖాన్‌పేటలో వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహిస్తున్న మహిళలు



మోటకొండూర్: చందేపల్లి గ్రామంలో..



రామన్నపేట : వెల్లంకిలో వ్రతం ఆచరిస్తున్న మహిళలు



భువనగిరి : వాయినాలు ఇచ్చుకుంటున్న మహిళలు



భూదాన్‌పోచంపల్లి: లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ..



భువనగిరి : సంతోషి మాత దేవాలయంలో..

ప్రజలంతా బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

చౌటుప్పల్ : ప్రజలంతా బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన బస్తీ దవాఖానాను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో ప్రజలకు విద్య, వైద్యం మరింతగా చేరువైందన్నారు. మునుగోడు నియోజకవర్గం స్వరాష్ట్రంలో అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జిల్లా వైద్యాధికారి మల్లిఖార్జున్‌రావు, ఉప వైద్యాధికారి యశోద, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వైద్యులు సుమన్‌కల్యాణ్, కాటం రాజు, నవీన్, జయంత్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్‌లు సుల్తాన్ రాజు, శ్రీధర్‌బాబు, సైదులుగౌడ్, ఎండి.బాబాషరీఫ్, లింగస్వామి, మల్లేష్, నాగరాజు పాల్గొన్నారు.



బస్తీ దవాఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల, జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

చౌటుప్పల్ : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని 8వ వార్డులో శుక్రవారం ఆయన పర్యటించారు. స్థానికులతో కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలన్నారు. మరోసారి తనకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పాశం సంజయ్‌బాబు, కానుగు బాలరాజు, గ్రంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్, వార్డు అధ్యక్షులు సుర్కంటి నవీన్‌రెడ్డి, సుక్క యాదయ్య, పోలోజు శ్రీనివాస్‌చారి, గుండెబోయిన అంజయ్య, వెంకటేష్, కానుగు ప్రవీణ్, పెద్దిరెడ్డి గోపాల్, భిక్షం పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలు

యాదగిరిగుట్ట రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు అవలంబిస్తున్నాయని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్దన్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసనగా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 29న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని శుక్రవారం మండలంలోని మల్లాపురం, చిన్నగౌరాయపల్లి గ్రామాల్లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులను రెండు ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని, తమ హక్కుల కోసం పోరాటాలు సాగించాలన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడీ కుమార్, జిల్లా నాయకులు బరిగె మదార్, శ్రీశైలం, సాయిరాం, యాదగిరి, చంద్రయ్య, మధు, నర్సింహులు, స్వామి, రాజు, శేఖర్, వెంకటయ్య, ఆంజనేయులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

భువనగిరి : బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఓయూ జేఏసీ చైర్మన్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ తోట్ల స్వామి యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ రాజకీయ చైతన్య వేదిక ఆధ్వర్యంలో బీపీ మండల జయంతి ఉత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో జన గణనతో పాటు కుల గణన చేసి బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. బీసీలకు రిజర్వేషన్ కల్పించడం కోసం బీపీ మండల్ అనేక పదవులను త్యాగం చేశారన్నారు. బీపీ మండల్ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అంతకు ముందు బీపీ మండల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మామిడాల కిరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేశం యాదవ్, వివిధ సంఘాల నాయకులు మిర్యాల శ్రీనివాస్, చంద్రశేఖర్, గుండెబోయిన సురేష్ యాదవ్, అవిశెట్టి రమేష్ యాదవ్, వెంకటేష్, సింహాద్రి, రమేష్, ఉప్పలయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తొట్ల స్వామి యాదవ్

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

మోత్కూరు : మండలం ముశిపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుషిపాక నాగరాజు, ప్రదీప్, దిలీప్, మహేష్, సతీష్‌లతో పాటు పలువురు శుక్రవారం తుంగతుర్తి శాసన సభ్యుడు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు కొండా సోంమల్లు, జిల్లా నాయకులు పైళ్ల దయాకర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నకరికంటి మత్స్యగిరి, పైళ్ల వెంకట్‌రెడ్డి, కూరెళ్ల దాస్, సతీష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీఎస్పీ కార్యాలయం ప్రారంభం

రామన్నపేట : మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన బీఎస్పీ కార్యాలయాన్ని శుక్రవారం బీఎస్పీ రాష్ట్రకన్వీనర్ మర్రి శోభ, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి ప్రియదర్శిని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళాకన్వీనర్ నర్ర నిర్మల, మండలఅధ్యక్షుడు మేడి సంతోష్, ఆదిమల్ల గోవర్ధన్, కోడి భీమప్రసాద్, మారయ్య, నర్సింహ, గద్దపాటి రమేష్, నర్సింహ పాల్గొన్నారు.

ఆదిమూలం బాబుకు నివాళి

భువనగిరిటౌన్ : రేణుక ఎల్లమ్మ తల్లి భువనగిరిటు ఘట్కేసర్ రూట్ ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు ఆదిమూలం బాబు (47) ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం భువనగిరి కొత్త బస్టాండ్ఎదుట ఆటో స్టాండ్ వద్ద ఆదిమూలం బాబు చిత్రపటానికి ఆటో యూనియన్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఇమ్రాన్, వెంకటేష్, భాస్కర్, షరీఫ్, రమేష్, భూ పాల్ రెడ్డి, చంద్రయ్య, అశోక్, నరేష్, డానియల్, రమేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

భువనగిరి : వలిగొండ మండలం నుంచి కలెక్టరేట్ ముట్టడి వెళ్తున్న బీజేపీ నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో బందారపు లింగ స్వామి, మైసోల్ల మత్స్యగిరి, పద్మారెడ్డి ,వెంకటేష్, జంగయ్య, పాండు పాల్గొన్నారు.

గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి

భువనగిరిటౌన్ : గృహ లక్ష్మి పథకం లబ్దిదారులను గ్రామ సభలు నిర్వహించి ఎంపిక చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్ భువనగిరిలో సీపీఎం భువనగిరి మండల కార్యదర్శి వర్గ సమావేశం అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మండల పార్టీ కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేష్, పల్లెర్ల అంజయ్య, కొండ అశోక్, నాగమణి పాల్గొన్నారు.

సూచికబోర్డు ఏర్పాటు

ఆలేరురూరల్ : మదర్‌డెయిరీ సమీపంలో వద్ద డివైడర్ మధ్యలో శుక్రవారం సూచిక బో ర్డును ఏర్పాటు చేశారు సూచిక బోర్డు ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పరిశీలించారు.

దళితబంధు వర్తింపజేయాలని వినతి

సంస్థాన్ నారాయణపురం: దళితులందరికీ దళితబంధు పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని గుండమిట్ల వాసులు శుక్రవారం తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో చెరుకుపల్లి శ్రీకాంత్, జనగాం సంజీవ, పొట్ట శ్రీను, చెరుకుపల్లి శివ, వలిగొండ యాదగిరి, ఎర్రోళ్ల లింగస్వామి, కృష్ణ, అశోక్, అజయ్, కృష్ణయ్య, యాదగిరి పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

సంస్థాన్ నారాయణపురం : మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ గౌడ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామంలో శుక్రవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుర్వి యాదయ్య, నర్సింహ, శంకరయ్య, లింగస్వామి, వినోద్, శ్రీకాంత్, తిరుపతయ్య, వెంకటయ్య, జంగయ్య, రాజు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

తుర్కపల్లి : మండలానికి చెందని పలువురికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం ఎంపీపీ బూక్యా సుశీల రవీందర్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపు రెడ్డి నరేందర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, సాగర్ల పరమేష్, ఎంపీటీసీ సంతోష భాస్కర్ రెడ్డి, సర్పంచ్‌లు సురేష్, శ్రీనివాస్ రెడ్డి, నిర్మల, మంగ్యా, మీనా బిచ్చునాయక్ లావణ్య, మంజుల, మహేందర్ నాయక్, మల్లప్ప, షరీఫ్, వెంకటేష్ సాయి పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

భువనగిరి : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొల్లెపల్లి కిషన్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం భువనగిరి ప్రెస్ సొసైటీ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 28,500లు అందజేశారు. కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి రాజు, చంద్రయ్య, కుమార్, అనిల్, నవీన్, మల్లేశం పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన ఇటీవల ఖమ్మంపాటి బుచ్చమ్మ (70) మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు, ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రూ.5వేల ఆర్థికసాయాన్ని సర్పంచ్ ఎలుగు శోభసోమయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండు యాదయ్య, సోమయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న లారీ డ్రైవర్ ఎండీ.రఫీని శుక్రవారం రాయల్ యూత్ సభ్యులు పరామర్శించారు. స్థానిక కౌన్సిలర్ ఎండీ.బాబాషరీఫ్ ఆధ్వర్యంలో రూ. 21వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఇస్మాయిల్, అబ్దుల్లా, చోటెబాయ్, హాశం, సమీర్, ఇశాఖ్, ఇరాన్, జావిద్ ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

మోటకొండూర్: బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కర్ణాటక గడక్ ఎమ్మెల్యే చంద్రు కేలమానీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బూత్‌స్థాయి లెవల్ కార్యకర్తలే బలంగా నమ్మి పనిచేసే పార్టీ భారతీయ జనతాపార్టీ అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిని బూత్ లెవెల్ కార్యకర్తల సూచన మేరకే పార్టీ నిర్ణయిస్తుందన్నారు. ఒక్కో కార్యకర్త, బూత్ ఇన్‌చార్జ్ ఒక మోదీగా భావించి వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, సుదగాని హరిశంకర్‌గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ చిరిగె శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పీసరి తిరుమలరెడ్డి, మండల అధ్యక్షులు జోరుక ఎల్లేష్, పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, అనంతుల పాండురంగారెడ్డి, గాజుల బాలరాజుగౌడ్, బైరపాక స్వామి, గుర్రాల స్వామి పాల్గొన్నారు.



మోటకొండూర్ : మాట్లాడుతున్న కర్ణాటక గడక్ ఎమ్మెల్యే చంద్రుకేలమాని

భువనగిరిలో బీజేపీ జెండా ఎగురవేయాలి

బీబీనగర్ : రానున్న ఎన్నికల్లో భువనగిరిలో బీజేపీ జెండా ఎగురవేయాలని బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జ్, కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే అవినాష్ జాదవ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాన మంత్రి మోదీ ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఫల్యాలను ఎండగట్టాలన్నారు, కార్యకర్తలు సమష్టిగా ఉండి కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు జంగారెడ్డి, నాయకులు బస్వారెడ్డి, కృష్ణ, తరుణ్‌రెడ్డి, రాజశేఖర్, అశోక్, వెంకటేష్, ఉప్పలాచారి తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అవినాష్ జాదవ్

సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

రామన్నపేట : నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి కోరారు. శుక్రవారం రామన్నపేటలో సహకార బ్యాంకు రూపొందించిన యూపీఐ యాప్‌ను పీఏసీఎస్ డైరెక్టర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా రూపొదించిన యాప్‌ద్వారా వినియోగదారులు తమ మొబైల్ ఖుంచివిలను నిర్వహించుకోవచ్చన్నారు. రైతులకు కర్షకమిత్ర పథకం ద్వారా ఎకరాకు రెండులక్షల వరకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు నక్క యాదయ్య, పిట్ట రాంరెడ్డి, కొండల్‌రెడ్డి, నాగు ఆంజనేయులు, మేనేజర్ ఉప్పల రవింద్రకుమార్, అసిస్టెంట్ మేనేజర్ భవానీ, సూపర్‌వైజర్ సాంబయ్యచారి, జాన్‌మిల్లన్ రజిత, సువనిత, అంబటి రవిందర్‌రెడ్డి, కొమ్ము అంజయ్య పాల్గొన్నారు.



రామన్నపేట : కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న పీఏసీఎస్ చైర్మన్, డెరెక్టర్లు

కాంగ్రెస్ టికెట్ కోసం పలువురు దరఖాస్తు

భువనగిరి : భువనగిరి నియోజకర్గ కాంగ్రెస్ టికెట్ కోసం వలిగొండ మండలంలోని ఆరూర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వాకిటి అనంతరెడ్డి శుక్రవారం గాంధీ భవన్ లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వాకిటి పద్మా, మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, ఎంపీటీసీ సామ రాంరెడ్డి, వెలిమినేటి సురేష్, బద్దం సంజీవరెడ్డి, బుర్ర నరసింహ, సుంకిశాల పరమేశ, కొడితల కరుణాకర్, మైపాల్ రెడ్డి, కసిరె బోయిన మచ్చగిరి, చిలుమల మల్లారెడ్డి, జిల్లా నరేందర్, పిశాటి సత్తిరెడ్డి, వాకిటి శరత్, పవన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి నియోజకర్గ నుంచి కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కనుముకుల గ్రామానికి చెందిన పాక మల్లేశ్‌యాదవ్ శుక్రవారం గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, బండారు ప్రకాశ్ రెడ్డి, ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, ఉడుతల సాయిరాం, రమేశ్‌గౌడ్, టింగిల్‌కార్ వెంకటేశ్, మర్రి రాజిరెడ్డి, సప్పిడి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆలేరు నియోజకవర్గానికి..

గుండాల : ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అవకాశం కల్పించాలని కోరుతూ డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి శుక్రవారం గాంధీభవన్‌లో టీపీసీసీ ఎలక్షన్ కమిటీ అధికారి ప్రతాప్‌రెడ్డికి దరఖాస్తు చేసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీలు ద్యాప కృష్ణారెడ్డి, నూనెముంతల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ యాదగిరి పాల్గొన్నారు.

మోటకొండూర్: ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ మోటకొండూర్ మండల అధ్యక్షుడు యెల్లంల సంజీవరెడ్డి శుక్రవారం గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఆయన వెంట మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ కొంతం మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, తండ రంగయ్యగౌడ్, అనంతుల నవీన్‌రెడ్డి, నెమ్మాణి సుబ్రమణ్యం, ప్రత్తికంఠం గౌతమ్‌రాజు పాల్గొన్నారు.



బొమ్మలరామారం : దరఖాస్తు అందజేస్తున్న మధుసూదన్ రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు, వంగపల్లి వాస్తవ్యులు కానుగు బాలరాజ్ గౌడ్ శుక్రవారం గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఆయన వెంట ఆలేరు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్, రాజు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ఆలేరు నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని కోరుతూమండలంలోని మర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ మోకు మధుసూదన్ రెడ్డి శుక్రవారం గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, మర్రి ఆగం రెడ్డి, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ధనావత్ సునీత, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

నకిరేకల్ నియోజకవర్గ టికెట్ కోసం..

రామన్నపేట : మండలంలోని ఉత్తటూరు గ్రామానికి చెందిన న్యాయవాది టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర శుక్రవారం గాంధీభవన్‌లో నకిరేకల్ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని తగిన న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రచ్చ శ్రీనివాస్

యాదగిరిగుట్ట: పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు రచ్చ శ్రీనివాస్‌ను ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమిస్తూ శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్‌సుందర్‌రావు, రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు, దాసరి మల్లేశంకు కృతజ్ఞతలు తెలిపారు.

డంపింగ్‌యార్డు తరలించాలి

యాదగిరిగుట్ట: పట్టణంలోని బీసీ కాలనీలోని ప్రభుత్వ హాస్టల్ పక్కన ఉన్న డంపింగ్ యార్డును తరలించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వనం రాజు, జిల్లా సహాయ కార్యదర్శి చింతల శివ, పట్టణ నాయకులు సోమేష్, దినేష్, గణేష్, కార్తీక్, నందన్, రమేష్ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెం, సూరెపల్లి గ్రామాల మధ్యన బ్రిడ్జి నిర్మాణానికి శుక్రవారం పంచాయతీరాజ్ డీఈ గిరిధర్, ఏఈ వెంకటేశం, సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొక్క అమృతధర్మారెడ్డి, ఉపసర్పంచ్ నారి రాజేందర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సరసాని నర్సిరెడ్డి, మేకల రవీందర్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, వారాల మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మేకల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

రసాయన ఎరువులు వినియోగించొద్దు

బొమ్మలరామారం : పంటల సస్యరక్షణ కోసం విచ్చలవిడిగా రసాయన ఎరువులు వినియోగించవద్దని డీఏఓ అనురాధ రైతులకు సూచించారు. బొమ్మలరామారం మండలంలోని జలాల్‌పూర్‌లో కూరగాయ తోటలను ప రిశీలించారు. రసం పీల్చే పురుగు నివారణకు లింగా కర్షణ బుట్టలు, పసుపు పల్లాలు ఏర్పాటు చేసుకోవాలని,తద్వారా చీడపీడలను అరికట్టవచ్చన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

భువనగిరిటౌన్ : వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది గత 21 రోజులుగా కొనసాగిస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బోడ భాగ్య, ధనమ్మ, కవిత, నిర్మల, మమత ఉన్నారు.